
ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 19 | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## 21వ శతాబ్దం మోడీదే



**సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే**

**మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం....**

**కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు.....**

**కర్నూలు,, అక్టోబర్ 16 :**

సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ

మిగతా 2లో

# అభివృద్ధి ఆంధ్ర



- జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు...
- ఒకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి...
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం...
- అభివృద్ధి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది..
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం...
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం...

**కర్నూలు,అక్టోబర్ 16 :**

ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద నిర్వహించిన సూపర్ సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సభలో పాల్గొన్నారు. తొలుత శ్రీశైలంలోని భ్రమరాంబికా, మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న ప్రధాని మోదీ అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ 13.429కోట్ల అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. సభలో సోదర సోదరీమణులారా అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నాయకత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రగతిపై మాట్లాడారు. దేశంలోనే నూతన ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువన్నారు. జీ ఎస్టీ సంస్కరణలతో ప్రతి పేదకూ మేలు జరగనుందన్నారు. కాంగ్రెస్ పాలనను విమర్శించి రాయలసీమ అభివృద్ధి ప్రాధాన్యతను నొక్కి చెప్పారు.

వివరాలు 2లో

## ప్రధాని మోడీ శ్రీశైలం క్షేత్ర దర్శనం



**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాని మోడీ**

**స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించిన వేద పండితులు**

**శ్రీశైలం, అక్టోబర్ 16 :**

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున

2లో

## ట్రంప్‌కు మోడీ గులాం

- పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం..
- రష్యానుంచి చమురు కొనద్దని ట్రంప్ ఆదేశిస్తే మోడీ నోరెత్తడంలేదు...
- ట్రంప్ నిర్ణయాన్ని మోడీ ఆమోదిస్తున్నారు..
- భయపడుతున్న మోడీ
- ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శలు



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 16 :**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ గులాం ఐయ్యారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి

2లో

## భారత్ రష్యానుంచి ఇక చమురుకొనదు

- రష్యాను ఒంటరి చేయడమే లక్ష్యం
- చైనాకూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తాను..
- ఒక కొనమని మోడీ నాకు మాటిచ్చారు..
- ఇదొక కీలక నిర్ణయం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్...




**వాషింగ్టన్, అక్టోబర్ 16 :**

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి

2లో

## ఇంద్రకీలాద్రిపై దీపావళి శోభ



**విజయవాడ, అక్టోబర్ 16 :**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దీపావళి శోభను సంతరించుకుంది. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు ఇవో వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు

మిగతా 2లో

## బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

**విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో**

**హైదరాబాదు, అక్టోబర్ 16 :**




వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనపై కోర్టును సీబీఐ ఆశ్రయించింది. విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత సెల్ నెంబర్‌కు బదులు.. మరో నెంబర్ ఇచ్చారంటూ కోర్టులో దాఖలు చేసిన మెమోలో సీబీఐ స్పష్టం చేసింది. ఆయన బెయిల్ షర తులు ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరఫు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది.అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నాననీ.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ

2లో

## టీడిపి అంటే ... తెలుగు దురహంకార పార్టీ

- టిడిపి నేతల ప్రవర్తన కాలకేయుల్లాగా వుంది..
- ఎమ్మెల్యే థామస్ నీచపు మాటలను ఖండిస్తున్నాం..
- దళిత మహిళల వ్యక్తిత్వ హననం సబబు కాదు..
- సిఎం చంద్రబాబు నోరు మెదపకపోవడం హేయం..
- సుగాలి ప్రీతి కేసుపై విర్రవీగిన పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారో..
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి..



**విశాఖపట్నం, అక్టోబర్ 16 :**

టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీ అని ధ్వజమెత్తారు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. మహిళలను అవమానించడమే టీడీపీ నేతల అలవాటుగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు. జీడీ నెల్లూరు వైఎస్సార్సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మి కోసం ఎమ్మెల్యే థామస్ నీచంగా మాట్లాడరని, మహిళలను అవమానించినా చంద్రబాబు ఏమి అనరు అనే ధైర్యంతో రెచ్చిపోతున్నారని వరుదు కళ్యాణి మండిపడ్డారు.

మిగతా 2లో

## ఆసియాకప్ హీరో తిలక్ వర్మకు సన్మానం



**హైదరాబాదు, అక్టోబర్ 16 :**

ఆసియా కప్ హీరో, యువ క్రికెటర్ తిలక్ వర్మ మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 'మనశంకరవరప్రసాద్‌గారు' చిత్రం షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా సెట్ కు వచ్చిన తిలక్ వర్మను చిరు సత్కరించారు. ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా సాధించిన ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన యువ సంచలనం తిలక్ వర్మ టాలెంట్, అంకితభావం , పోరాట స్ఫూర్తిని మెగాస్టార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ అరుదైన క్షణంలో చిరంజీవితో పాటు హీరోయిన్ నయనతార, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి, కాస్ట్యూమ్ డిజైనర్ సుష్మిత కొణిదెల కూడా పాల్గొన్నారు.

# భారత్ రష్యానుంచి ఇక చమురు కొనదు.. ట్రంప్

(మొదటి పేజీ (తరువాయి)

సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్



గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

# ట్రంప్‌కు మోడీ గులాం

(మొదటి పేజీ (తరువాయి)

సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

# ప్రధాని మోడీ శ్రీశైలం క్షేత్ర దర్శనం

(మొదటి పేజీ (తరువాయి)



స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనాననంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించుకున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి ఆంధ్ర ... ప్రధాని మోడీ

(మొదటి పేజీ (తరువాయి)

జెఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ



ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని

# తెలుగు దురహంకార పార్టీ

(మొదటి పేజీ (తరువాయి)

టిడిపి నేతల వాళ్ళ ఇంట్లో వాళ్ళని అంటే ఎలా ఉంటుంది. దళిత మహిళ అని కూడా చూడకుండా వ్యక్తిత్వ హననం చేశారు. ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే కృపాలక్ష్మికి ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలి.కృపాలక్ష్మి నిజాలు మాట్లాడితే ఆమెపై దాడి చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో టిడిపి నేతలు కాలకేయుల్లా ప్రవర్తిస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జనసేన మహిళ నేత వీడియోలు తీయించాడు.. డబ్బులు ఎరచూపి వీడియోలు తీయించారని కోట వినూత ఆరోపించారు. తప్పుడు పనులు చేసిన వారిపై పోలీసులను ఉపయోగించడం లేదు. సుగాలి ప్రీతి తల్లిని నిర్బంధించడానికి మాత్రం పోలీసులను వాడుతున్నారు.సుగాలి ప్రీతి తల్లిని అడ్డం పెట్టుకొని పవన్ ఓట్లు దండుకున్నారు. సుగాలి ప్రీతి కేసును సిబిఐకు ఇస్తామని ఎన్నికలకు ముందు పవన్ మాట్లాడారు. సుగాలి ప్రీతి తల్లికి న్యాయం చేయాల్సిన బాధ్యత బాబు పవన్ కళ్యాణకు లేదా?, సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారు సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారుమారయ్యాయి..?, ఎన్నికల్లో ఓట్ల కోసం సుగాలి ప్రీతి కేసును వాడుకున్నారు. జడ్పీ చైర్పన్ ఉప్పాల హారికపై టిడిపి గుండాలు దాడి చేశారు. కేసు పెడితే కనీసం పోలీసులు పట్టించుకోలేదు. రాష్ట్రంలో మహిళలపై ఎన్ని దాడులు జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మహిళల పట్ల తప్పులు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?' అని ప్రశ్నించారు వరుదు కళ్యాణి.

# 21వ శతాబ్దం మోడీదే.. సిఎం చంద్రబాబు ప్రశంసలు

(మొదటి పేజీ (తరువాయి)

సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ది పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్దిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో



స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు..

# ఇంద్రకీలాద్రిపై దీపావళి శోభ

(మొదటి పేజీ (తరువాయి)


జరుగుతున్నట్లు వెల్లడించారు.ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ నిజమైన కర్మయోగి.. పవన్ కళ్యాణ్

**కర్నూల్, అక్టోబర్ 16 :**

ప్రధాని మోడీ ఓ నిజమైన కర్మయోగి
దేశం తలెత్తుకునేలా పాలన చేస్తున్న మోడీ
కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు ఉండాలి
కర్నూలు సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

కర్నూలు,అక్టోబరు16(ఆర్ఎన్): దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. మోదీ దేశాన్ని మాత్రమే కాదని.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్‌ని మోదీ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని సూచించారు. మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కొనసాగించడం లేదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశర చేస్తున్నారని కొనియాడారు పవన్ కల్యాణ్. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కర్మయోగిగా చూస్తాం.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్నారు కాబట్టే మోడీని కర్మయోగి అంటాం అని పేర్కొన్నారు. ఇక ఇక, ఆంధ్రప్రదేశ్‌లో



కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలని ఆకాక్షించారు పవన్ కల్యాణ్.. దీని కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని నిలబడతాం అన్నారు.. ఇబ్బందులు ఉన్నా.. ఏమున్నా తట్టుకుని నిలబడాలని సూచించిన ఆయన.. ఒక తరం కోసం ఆలోచించే నాయకులు సీఎం చంద్రబాబు అని.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అందరం సమష్టిగా పనిచేస్తాం.. వచ్చే తరం ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్.. మరోవైపు, ప్రధాని మోడీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను నడుపుతున్నారు.. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారని ప్రశంసించారు.. దేశ జెండా ఎంత పౌరుషంగా ఉంటుందో.. అలాగే దేశ పటాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారని పేర్కొన్నారు.

# బెయిల్ షరతులు ఉల్లంఘన

(మొదటి పేజీ (తరువాయి)

సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ
సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరఫు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.

# గొరిదిండ్లలో ఆకస్మిక పర్యటన

### జిల్లా పరిషత్ సీఈవో బి. శివశంకర్ ..

**ఆత్మకూరు, అక్టోబర్ 16:**
మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామ పంచాయతీని జిల్లా పరిషత్ సీఈవో బి. శివశంకర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ పంచాయితీలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణను తనిఖీ చేశారు. గ్రామంలో తిరిగి పంచాయతీ ద్వారా జరుగుతున్న చేత్త సేకరణను, తడి చెత్త, పొడి చెత్తగా ఇస్తున్నారా ఏ విధంగా చెత్త సేకరణ చేస్తున్నారు అన్న వివరాలను ప్రజల నుంచి తెలుసుకునీ సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి సరఫరా విషయమై తీసుకుంటున్న చర్యలను పరిశీలించి సూచనలు చేశారు. సచివాలయము లోని అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను సందర్శించి అక్కడ తయారవుతున్న వర్మీ కంపోస్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ భాషా, సర్పంచ్ నాగరత్నమ్మ, పోతన్న, మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.


చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో బి. శివశంకర్


చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో బి. శివశంకర్

# యాడికిలో ఘనంగా గ్యార్మీ వేడుకలు

### స్వామివారి గంధం ఊరేగింపు.. దస్తగిరికట్ట వద్ద అన్నదానం..

**యాడికి, అక్టోబర్ 16 :**
యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డులోని ఈద్గా మైదానం సమీపంలో గురువారం మహబూబ్ సుభాహాన్ని (దస్తగిరి) స్వామి జండా కట్టల వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా గ్యార్మీ పండుగలు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం పెద్దలు జిలాన్ భాష. షేక్షావలి. ఖాజా. నూర్ భాష. చాంద్ బాషా తదితర ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుకలు ఘనంగా జరిగాయి. యాడికిలోని కోన రోడ్డు ఈద్గా మైదానం సమీపంలో జండా కట్ట వద్ద భక్తిశ్రద్ధలతో జెండా నిషానీ. స్వామివారి గంధం ఊరేగించి స్వామివారి సమర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మాబు సుబహాని దస్తగిరి స్వాముల వారి పూలషేరా. జెండాలు మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని అల్లాని వేడుకున్నారు. అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి దర్శించుకుని తమ తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు.
అనంతరం అన్నదాన కార్యక్రమం స్వామివారి పవిత్ర మలీదా ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని దస్తగిరి స్వాములవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


ఈద్గా జండా కట్ట వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


స్వామివారి జెండా కట్ట

# సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 16:**
సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం అవసరమని వక్తలు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో పీవీకేకే పీజీ కళాశాల విద్యార్థులు సెమినార్ నిర్వహించారు. ఆహార సముతల్యం గురించి గోడ పత్రాల ద్వారా వివరించారు. సమతుల్య ఆహారం వలన మానవ ఆరోగ్య జీవనానికి సంపూర్ణముగా ఉపయోగపడుతుందని తృణధాన్యాలను మాంసకృతులు తేలికపాటి ప్రోటీన్లు అధిక శాతం గల గింజలను తీసుకుంటే సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎస్ వి డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ చక్రధర్ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ ఈ సెమినార్ అంశమునకు మొదటి బహుమతిని విద్యార్థులకు అందజేశారు. కళాశాల అధ్యాపకురాలు నీలు పర్యవేక్షించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మునికృష్ణారెడ్డి విద్యార్థి బృందాన్ని అభినందించారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రం అందిస్తున్న ఎస్వి డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ చక్రధర్ రెడ్డి

# రైలు కిందపడి మహిళ మృతి

**యాడికి. అక్టోబర్ 16 :**
యాడికి మండల పరిధి లోని రాయలచెరువు గ్రామం చందన రైల్వే గేటు సమీపము నందు గురువారం మధ్యాహ్నం మద్దిలేటమ్మ(45) రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రాయల చెరువు గ్రామానికి చెందిన దస్తగిరి భార్య మద్దిలేటమ్మ గురువారం మధ్యాహ్నం రైల్వే గేటు పరిసర ప్రాంతంలో తిరుగుతూ ఉన్న సందర్భంలో స్థానికులు గమనించారు. అయితే ఆమె ప్రమాదవశాత్తు మృతి చెందిందా తెలియాల్సి ఉంది. కాగా దస్తగిరి మద్దిలేటమ్మకు ఒక కుమారుడు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# రాజకీయ ఉద్దండుడు గుమ్మనూరు జయరాం

### ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదినోత్సవ వేడుకలు .. ప్రజలకు అన్నదానం చేసిన టిడిపి నేతలు..

**పామిడి, అక్టోబర్ 16:**
రాజకీయాల్లో అపార అనుభవం గడించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపు పొందారని టిడిపి నేతలు కత్రిమల ప్రభాకరచౌదర, జింకల సంజీవకుమార్ పేర్కొన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆపార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా వారు మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు. ఈక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం నియొజకవర్గ అభివృద్ధి, పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తు ఎన్డీఏదే అని రాబోవు ఎన్నికల్లోనూ కూటమి విజయాన్ని సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గుమ్మనూరు జయరాం తిరిగి గుంతకల్లు ఎమ్మెల్యేగా అవుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలెదురైనా తక్షణం స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మా మోహన్, నల్లబోతుల శ్రీనివాసులు, హుసేన్ ఫీర, బాబా ఫక్రుద్దీన్, రాజు, శ్రీరాములు, పి.కొండాపురం శ్రీనివాసులు, బాలరాజు, సుంకప్ప, రమేష్ గౌడ్, కందపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అన్నదానం చేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదినోత్సవం కేకు కట్ చేస్తున్న నాయకులు

# గార్లదిన్నెలో కోటి సంతకాల సేకరణ

### వైకాపా శింగనమల నియోజవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ..

**శింగనమల, అక్టోబర్ 16:**
రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ప్రైవేటీకరించడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వైకాపా శింగనమల నియోజవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శింగనమల నియోజవర్గం గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, గార్లదిన్నె మండల పరిశీలకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ పేద విద్యార్థులు, ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పేదలకు ఉచిత వైద్య విద్య, వైద్య సేవలు అందకుండా పోతాయని ఆరోపించారు. అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు 'రచ్చబండ కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీ చేస్తున్నామన్నారు. 28న నియోజకవర్గ స్థాయిలో భారీ ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా స్థాయి ర్యాలీలు, కలెక్టర్లకు మెమొరాండం సమర్పణ, నవంబర్ 25న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాలను గవర్నర్‌కు సమర్పించాలని నిర్ణయించామన్నారు.
గార్లదిన్నె మండల పరిశీలకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో కోటి సంతకాల సేకరణ, నిరసన కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ క్రియాశీలకంగా పాల్గొంటున్నామన్నారు. ఈ నిరసన ద్వారా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించకుండా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, శింగనమల మండలం పరిశీలకులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు, నీలం భాస్కర్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా శింగనమల నియోజవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న గార్లదిన్నె మండల పరిశీలకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి. పాల్గొన్న కార్యకర్తలు

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పుటల్లోకి ఎక్కిన తాడిపత్రి శ్రీ శివసాయి మందిరం

### టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ ప్రయత్నానికి తొలి అడుగు.. ప్రపంచంలో ఏకశిలా సాయిబాబా విగ్రహంగా పేరు ప్రఖ్యాతలు.. జైపూర్ నుంచి తాడిపత్రికి .. 9.5అడుగులు ఎత్తు, 7 టన్నులు బరువు.. సర్టిఫికెట్ అందుకున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎస్.వి రవీంద్రరెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 16:**
తాడిపత్రి పట్టణం సంజీవ్ నగర్ 5వ రోడ్డులో వెలిసిన శ్రీ శివసాయి మందిరంలో సాయిబాబా విగ్రహం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. రాజస్థాన్ లోని జైపూర్ నుంచి ప్రత్యేకంగా ఏకశిలతో 9.5 అడుగులు ఎత్తు, 7టన్నులు బరువు కలిగి ఉండటం ఈ సాయి బాబా విగ్రహం యొక్క ప్రత్యేకత. అహ్మదాబాద్ కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు చెందిన అధికారి పవన్ సోలంకి తాడిపత్రికి చేరుకుని విగ్రహం ఎలా ఉంది ఏకశిలనా, విగ్రహం యొక్క ప్రత్యేకత ఏంటో క్షుణ్ణంగా తెలుసుకుని వెళ్లారు. అనంతరం రికార్డులు పరిశీలించి భారతదేశంలోనే ఎక్కడ కూడా ఇలాంటి ఏకశిలా విగ్రహం, ఇంత భారీ పరిమాణంలో లేదని ధ్రువీకించారు. అనంతరం గురువారం తాడిపత్రికి చేరుకుని పవన్ సోలంకి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, మెడల్స్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, ఎస్.వి రవీంద్రరెడ్డిలకు అందజేశారు. ఈసందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రికి ఆధ్యాత్మికలో ప్రపంచ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా చేసే ప్రయత్నంలోనే ఇలాంటి అవార్డులు రావడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తాడిపత్రి ప్రజలు, మహిళలు సైతం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.


వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకుంటున్న దృశ్యం


భారీగా తరలివచ్చిన భక్తులు


చేతుల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు

# ఆరోగ్యమే మహాభాగ్యం

### చేతుల శుభ్రతపై అవగాహన ..

**పామిడి, అక్టోబర్ 16:**
ఆరోగ్యమే మహాభాగ్యం అని అంగన్వాడి కార్యకర్త జే.ఎల్.నారాయణమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని దుర్గమ్మవీధి అంగన్వాడి కేంద్రం-2లో పోషక మాసోత్సవాన్ని పురష్కరించుకుని చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా అంగన్వాడి కార్యకర్త జే.ఎల్.నారాయణమ్మ మాట్లాడుతూ ఏదైనా వంట చేసే ముందు తరువాత, ఆహారాన్ని తీసుకునే ముందు తరువాత, మూత్ర మల విసర్జన అనంతరం చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యాధులు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నివారించటంలో చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడం కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవటం ద్వార వ్యాధులకు కారణమయ్యే క్రిములు వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని తెలిపారు. పరిశుభ్రతను పాటిస్తూ రోగాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కాలనీ అంగన్వాడి కార్యకర్త ప్రేమకుమారి, గర్భిణీలు బాలింతలు చిన్నారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ ఆనంద్‌తో చరిస్తున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

# కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 16:**
తాడిపత్రి పట్టణానికి విచ్చేసిన అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్‌ని గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎన్.హెచ్ 544 డికి సంబంధించి ముచ్చుకోట, ఎరగుంటపల్లి, బుగ్గ, పులిప్రొద్దుటూరు గ్రామాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ల్యాండ్ ఆక్వేషన్‌కి స్పెషల్ ఆఫీసర్‌ని నియమించి తొందరగా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.


అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ నాగేంద్ర

# జన సమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు

**రొళ్ల, అక్టోబర్ 16 :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమణ కుమార్ సహకారంతో జన సమర్థ పోర్టల్ పై ఆర్.బి.ఐ.సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ లు అశోక్ ఫీల్డ్ లెవెల్ అధికారులకు గురువారం అవగాహన నిర్వహించారు. స్థానిక శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి అధ్యక్షతన జన సమర్థ పోర్టల్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సమర్థ్ పోర్టల్ ద్వారా ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన ప్రధానమంత్రి ముద్ర యోజన,వీవర్స్ ముద్ర యోజన పీఎంఈజీపీ,సూర్య ఘర్ యోజన,పీఎం స్వానిధి తదితర రుణాలకు సులభంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు అదేవిదంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నాగేంద్ర పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించారు రైతులు సూర్యఘర్ యోజన ద్వారా రాయితీతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులకు విద్యుత్ బిల్లులు తగ్గుతాయని వివరించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం,చేనేత ముద్ర యోజన,సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహకాలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నిజాముద్దీన్ ఏపీజిబి బ్యాంక్ మేనేజర్ చేతన్ ఆర్.బి.ఐ.సి..ఎఫ్.ఎల్ కౌన్సిలర్,నాగేంద్ర శృతి వెలుగు ఏపీఎం నాగరాజు,పంచాయతీ కార్యదర్శి పరమేష్ సీసీలు,భీమరాజు,రంగప్ప,గ్రామ సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

## పంట దిగుబడి అంచనాకు పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 16:**
ఖరీఫ్ సీజన్‌లో వర్షాధార పంటగా మండలంలో సాగు చేసిన వేరుశనగ పంటలో పంటల దిగుబడి అంచనా కొరకు అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. గురువారం మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో సర్వే నెంబర్ 239-బిలో కె.నరసింహులు సాగు చేసిన వేరుశనగ పంటలో 5-5 మీటర్ల కొలతలతో పంటకోత ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. ఇందులో రెండు కేజీల 630 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ పంటకోత ప్రయోగాలను బత్తలపల్లి ఏ ఎస్ ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెఏ సత్యనారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## 19న కోటి సంతకాల సేకరణ

### విజయవంతం చేయండి.. మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్..

**అమరాపురం, అక్టోబర్ 16:**



మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెం 19 న అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కె.వి.ఉషశ్రీచరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వీరి పర్యవేక్షణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరాపురం మండల అధ్యక్షుడు, అమరాపురం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 19 న ఆదివారం ఉదయం 10 గంటలకు అమరాపురం వైయస్సార్ సర్కిల్ నందు "రచ్చబండ"కార్యక్రమం నిర్వహించి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైయస్సార్ సి.పి. మండల్ కన్వీనర్ త్రిలోక్నాథ్ కోరారు. :అమరాపురం మండల%శ% రాష్ట్రస్థాయి నాయకులు నియోజకవర్గంలో అనుబంధ కమిటీ ఎస్సీ బీసీ అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కన్వీనర్లు పంచాయతీ ఇంచార్జీలు పంచాయతీ కమిటీ సభ్యులు పంచాయతీ అనుబంధ కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగ కమిటీల అధ్యక్షులు,కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తరలిరావాలని త్రిలోక్ నాథ్ కోరారు.

# పుట్టపర్తిలో అసాంఘిక కార్యకలాపాలు !

### అధికార పార్టీ నాయకులకు ముడుపులిస్తూ నకిలీ మద్యం, పేకాట, వ్యభిచారం.. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట వ్యాఖ్యల్లో ఆంతర్యం ఏమిటి..

**పుట్టపర్తి, అక్టోబర్ 16:**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నిలయమైన పుట్టపర్తిలో అసాంఘిక కార్యకలాపాలు జోరుగా కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆరోపణలు అలజడి సృష్టిస్తున్నాయి. బుధవారం పుట్టపర్తిలో నకిలీ మద్యంపై పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో పేకాట, నకిలీమద్యం, వ్యభిచారం జోరుగా కొనసాగుతోందని ఆరోపించారు. వాటితో కొందరు టీడీపీ నాయకులకు ముడుపులు చెల్లించి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని బహిరంగంగా మాజీ ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. అదేవిధంగా మాజీమంత్రి పేరును ఉచ్చరిస్తూ దేశవిదేశాల్లో పుట్టపర్తిని అప్రతిష్టపాలు చేసేందుకే ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపించారు. వ్యభిచారం చేయించి, పేకాట ఆడించి ఆ డబ్బులతో మీరు సంపాదన చేసుకోవాలనే ఒక దుర్మార్గపు ఆలోచన అంటూ దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను పరిశీలిస్తే పుట్టపర్తి నియోజకవర్గంలో అంత పెద్ద ఎత్తున అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయా అనేది అందరినీ ఆలోచింపజేస్తున్న ప్రశ్న. మాజీ ఎమ్మెల్యే ఆరోపించినట్లు నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో మాత్రమే ఆ అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయా.. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కొనసాగుతున్నాయా అనేది ప్రశ్నార్థకం. నియోజకవర్గంలోని పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, నల్లమాడ, ఓబుళదేవరచెరువు, అమడగూరు మండలాల్లో జోరుగా అధికార పార్టీకి చెందిన నాయకులే పేకాట ఆడిస్తున్నారని ఆరోపణలున్నాయి. అందుకు కొంతమంది పోలీస్ అధికారులు కూడా ముడుపులు తీసుకుంటూ పూర్తి సహకారాన్నిచ్చారన్న విమర్శలు కూడా ఉన్నాయి. గతంలో ఒక సర్కిల్ స్థాయి అధికారి ఎస్పీ కార్యాలయంలోని అధికారులకు కూడా ముడుపులు సమర్పించి యధేచ్ఛగా పేకాట ఆడించారన్న అపవాదు కూడా పోలీస్ శాఖపై లేకపోలేదు. అదేవిధంగా



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అధికార పార్టీ నాయకులతో మద్యం షాపుల నిర్వాహకులతో ముడుపులు తీసుకుని ప్రతి గ్రామంలో కూడా బెల్టుషాపుల నిర్వహణ కొనసాగే విధంగా అవకాశం కల్పించారన్న ఆరోపణలున్నాయి. అక్కడక్కడ మద్యం షాపుల నిర్వాహకులే కల్తీ మద్యం అమ్మకాలకు తెరతీస్తూ అక్రమ సంపాదనకు తెరలేపారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇవి ఏ ప్రభుత్వంలో అయినా షరామామూలుగా కొనసాగుతున్నవే. అయితే వ్యభిచారం కూడా అధికార పార్టీ నాయకుల అండదండలతో కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే చెప్పిన మాటలు దుమారం రేపుతున్నాయి. నియోజకవర్గంలోని పుట్టపర్తి మినహా వేరే మండలాల్లో వ్యభిచారం కొనసాగే అవకాశాలు లేవు. అయితే అప్పుడప్పుడూ పుట్టపర్తి పట్టణంలోని లాడ్జిలపై పోలీసులు దాడులు నిర్వహించినప్పుడు కొంతమంది వ్యభిచారం చేస్తున్న వారినీ, నిర్వహిస్తున్న వారినీ అదుపులోకి తీసుకున్న సంఘటనలున్నాయి. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట మాటలను పరిశీలిస్తే పవిత్ర స్థలమైన పుట్టపర్తిలో వ్యభిచారం అధికంగా కొనసాగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చెప్పిన మాటలను పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుని అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతుంటే వాటిపై ఉక్కుపాదం మోపుతుందా...! మాజీ ఎమ్మెల్యే మాటలను పట్టించుకోవడమేంటని, అవి కేవలం ఆరోపణలు మాత్రమేనని మిన్నకుండిపోతారా వేచి చూడాల్సిందే.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

### కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని నిరసన ర్యాలీ..

**హిందూపురం, అక్టోబర్ 16 :**
కక్షిదారులు, న్యాయవాదులకు అందరికీ అనుకూలంగా ఉన్న కర్నూలులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్ప కోరారు. ఇందులో భాగంగా గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధానవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం అమరావతిలో హైకోర్టు ఉండటంతో అటు న్యాయవాదులు ఇటుక అక్షదారులు అనేక వ్యయప్రయాసాలకు గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచించి కర్నూలును న్యాయ రాజధాని చేయడంవల్ల రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, రాజశేఖర్, నాగరాజు రెడ్డి, సుదర్శన్, సిద్దు, ఇండాద్, శ్రీరాములు, మనోహర్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## దోమల నివారణకు మలాథయన్ పౌడర్ పిచికారి

**తనకల్లు, అక్టోబర్ 16 :**
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కోర్టి కోట సచివాలయ పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగదిన్నేపల్లి, తోడెండ్లగట్టుపల్లి , కోర్టి కోట లో దోమల నివారణకు ముందస్తుగా మలాథియన్ పౌడర్ ను పిచికారి చేశారు. ఈ కార్యక్రమం లో కదిరి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ %eu%. రామాంజులు ఆధ్వర్యంలో మలాథియాన్ పౌడర్ను పు ఫోకల్ స్ప్రే ఐఆర్ఎస్ చేయడం జరిగింది .దోమల నివారణకు 15 రోజులు ముందు ఇదే సచివాలయం నందు ఫాగింగ్ చేయడం జరిగినది. కొర్తికోట సచివాలయము లోని అన్ని పల్లెలకు పిచికారి చేయడం జరిగినది .దోమలు పిచ్చికారి చేసిన తర్వాత రెండు నెలలు గోడమీద కూర్చోకుండా వాసనకు ఇంటి లోపల రాకుండా కాపాడుతాదని తెలియజేయడం జరిగింది.ఇంటి లోపల చీకటిగా ఉన్న ప్రాంతంలో,బాత్రూమ్ లో బట్టలు విప్పి వేయడం ద్వారా దోమలు అక్కడ ఆవాసం ఉంటాయని తెలియచేయడం జరిగింది.ఈ మందు పిచికారి చెయ్యడం వలన దోమలు లేకుండా వెళ్లిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ %eu%. రామాంజులు, ఏం ఎల్ హెచ్ పి రోహిణి,హెల్త్ అసిస్టెంట్లు జి. మునల రెడ్డి, జి. మోహన్ రెడ్డి, సచివాలయ ఎఎన్ఎం వరలక్ష్మి, సెక్రెటరీ నౌషాద్, ఆశాలు రెడ్డెక్క , ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



దోమల నివారణ మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

## పేదలకు వైద్య విద్య అందకుండా చేసేందుకు కూటమి కుట్ర

### రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి..

**నల్లమాడ, అక్టోబర్ 16:**
పేద, మధ్య తరగతి వర్గీయులకు వైద్య విద్య అందకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం మండలంలోని చారుపల్లి, యర్రవంకపల్లి, రెడ్డిపల్లి, వేళ్ళమద్ది, కొండికిందతాండా, పాతంతకుపల్లి పంచాయతీలలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ స్వచ్ఛందంగా సంతకాలను చేసేందుకు ముందు కొస్తున్నారన్నారు. తమ పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణకు భారీ స్పందన



నల్లమాడ మండలంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి




కోటి సంతకాల సేకరణ పోస్టర్లు విడుదల దృశ్యం

లభిస్తోందన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయకూడదంటూ ప్రజలు చేస్తున్న సంతకాలను చూసైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులను కేటాయిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైద్య కళాశాలల కోసం వెచ్చించిన మొత్తం పక్కన పెడితే సుమారు రూ 3,500ల కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వుందన్నారు. రాష్ట్రంలోని యువతకోసం వైద్య విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆ మొత్తాన్ని కూడా వెచ్చించకుండా తమ పార్టీకి అనుకూలంగా వున్న వ్యక్తులకు అప్పగించాలనుకోవడం దుర్మార్గం అన్నారు. తమ పార్టీ మెడికల్ కళాశాలల విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మాజీ ఎమ్మెల్యే వివరించారు. రచ్చబండ కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా హాజరైన ప్రతి పంచాయతీలోనూ సంతకాలను చేశారు. ఈకార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రంప్ ధోరణికి భయపడుతున్న ప్రధాని మోదీ

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి..

**అగళి, అక్టోబర్ 16 :**



డోనాల్డ్ ట్రంప్ యొక్క దృఢమైన ధోరణి కారణంగా ప్రధానమంత్రి మోడీజీ భయపడుతున్నట్లు కన్పిస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు తెలిపారు.ఎక్స్ సోషల్ మీడియా వేదికగా గురువారం రఘువీరారెడ్డి పలు ఆసక్తికరమైన విషయాలు పట్ల ఆయన ట్వీట్ చేసారు. భారతదేశం రష్యా నుండి చమురు కొనుగోళ్లు నిలిపివేస్తుందని ప్రకటించే విషయంలో ట్రంప్కు ముందుజాగ్రత్తగా అవకాశం ఇచ్చారన్నారు. పలు సందర్భాల్లో ట్రంప్ బహిరంగంగా నిర్లక్ష్యం చేసినప్పటికీ, మోదీ మాత్రం తరచూగా స్నేహపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నారన్నారు.అలాగే ఆర్థిక మంత్రిని అమెరికా పర్యటనను కూడా రద్దు చేశారన్నారు. షార్మ్ ఎల్ – షేఖ్ వంటి కీలక అంతర్జాతీయ వేదికలకు హాజరుకాకపోవడం, అలాగే ట్రంప్ వివాదాస్పదమైన "ఆపరేషన్ సిందూర్" పై మౌనం వహించడం ఇవన్నీ ఒక విధమైన సంయమనాన్ని సూచిస్తున్నాయన్నారు.దీని ద్వారా న్యూ ఢిల్లీ ప్రభుత్వం వాషింగ్టన్ను అసహనపరచకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తోందని అర్థమవుతుందని రఘువీరారెడ్డి తెలిపారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందాం

### సమన్వయకర్త బీఎస్ మక్బూల్ ..

**తలుపుల, అక్టోబర్ 16:**
రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా వైసీపీ చెప్పిన లక్ష సంతకాల. సేకరణ లో భాగంగా గురువారం కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ గుండువారిపల్లిని సందర్శించారు. ఈ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కూటమి.ప్రభుత్వం ప్రజావ్యతిరేకపాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్త ర్ చాంద్బాషా, లింగాల లోకేశ్వర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్ కుర్లి శివారెడ్డి రమణ పాల్గొన్నారు



సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

## ఆటోను ఢీకొట్టిన లారీ

### ఒకరి మృతి, పలువురికి గాయాలు..

**బత్తలపల్లి, అక్టోబర్ 16:**
బత్తలపల్లి, పొట్లమర్రి మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన బేల్దారి కార్మికుడు గోగుల పెద్దన్న (77) మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. పెద్దన్న తెల్లవారుజామున చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. పోలీసులు తెలిపిన వివరాలు సుమారు పెద్దేక్ర క్రితం పెద్దకోట్ల నుండి కుటుంబ సభ్యులతో కలిసి బత్తలపల్లి వద్దే కాలనీకి వలస వచ్చి, అక్కడ బేల్దారిపని చేసుకుంటూ పెద్దన్న జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. బుధవారం పెద్దన్న తన కాలనీవారితో కలిసి గొట్లూరు గ్రామంలో పనికి వెళ్లి తిరిగి ఆటోలో బత్తలపల్లికి వస్తున్నారు. బత్తలపల్లి,పొట్లమర్రి మధ్య ఉన్న అన్నపూర్ణ దాబా వద్దకు ఆటో చేరుకోగానే, ధర్మవరం వైపు నుండి వేగంగా వస్తున్న ఒక లారీ అదుపుతప్పి ఆటోను వెనుక వైపు నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న హనుమంతు, రామాంజనేయులు, అరుణ్ కుమార్, పెద్దన్న, రమాదేవి, వెంకటరాముడు, ఓబిలేసు తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే క్షతగాత్రులను బత్తలపల్లి %eu% హాస్పిటల్కు తరలించారు. వీరిలో పెద్దన్న పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పెద్దన్న గురువారం తెల్లవారుజామున మృతి చెందాడని తెలిపారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్దన్న మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చనిపోయిన పెద్దన్నకు భార్య రామాంజినమ్మ, నలుగురు కొడుకులు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గోగుల పెద్దన్న (ఫైల్ ఫోటో)

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి

### మహిళల ఆవేదన..

**ముదిగుబ్బ, అక్టోబర్ 16:**
మండల కేంద్రమైన ముదిగుబ్బ మేజర్ పంచాయతీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మహిళలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పట్టణంలోని మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా కొత్తగా డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బస్టాండ్ ప్రాంతం నుంచి ఇరువైపులా తీసుకొచ్చే డ్రైనేజీని ఆంధ్రాబ్యాంకు వద్ద గల కల్వర్టులో కలుపుతున్నారని తెలిపారు. అయితే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వెనకవైపు నుంచి యూనియన్ బ్యాంకు ఎదురు దాకా ఉన్న కాలనీ గుండా ఈ మురికినీరు ముదిగుబ్బ వంకలోకి ప్రవహిస్తోందని వారు పేర్కొన్నారు. మా ప్రాంతంలో



అధికారికి వినతిపత్రం అందిస్తున్న మహిళలు

ఉన్న పాత డ్రైనేజీ కాలువ ఆక్రమణకు గురై కుచించుకుపోవడంతో వర్షాలు కురిసినప్పుడు మురికినీరు వీధుల్లోకి ప్రవహించి ఇళ్లలోకి వస్తోందని వారు వాపోయారు. ఇప్పటికే దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా పెరిగిందని, పిల్లలు, వృద్ధులు తరచూ రోగాలకు గురవుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కొత్త డ్రైనేజీ వ్యవస్థ ద్వారా మరింత మురికినీరు తమ కాలనీ వైపు చేరే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మెయిన్‌రోడ్డులో చేపట్టినట్లే తమ కాలనీ లోనూ సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థను కొనసాగించి రైల్వే ట్రాక్ క్రిందగా మురికినీరు వెళ్ళేవిధంగా మళ్లించాలని వారు కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే నిర్మాణ పనులను అడ్డుకోవడమే కాక రోడ్డెక్కి నిరసనలకు దిగుతామని మహిళలు హెచ్చరించారు. అధికారులు వెంటనే కాలనీలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అధికారికి వినతిపత్రం అందిస్తున్న మహిళలు

## ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే పరిటాల సునీత.

**అనంతపురం రూరల్, అక్టోబర్ 16 :**
ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కర్నూలు జిల్లాలోని నన్నూర్ టోల్ ప్లాజా వద్ద జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ బహిరంగ సభకు తోటి ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాల అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పూర్తిగా సహకారం అందిస్తోందన్నారు. దేశం కోసం ప్రధాన మంత్రి మోదీ, రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు.





# ప్రధానమంత్రికి ఘనస్వాగతం

**ఆదోని అక్టోబర్ 16:**

కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కర్నూలు ఎయిర్‌పోరు లో ఉదయం ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్పోర్ట్ నుంచి శ్రీశైలం కు హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లి శ్రీశైలం మల్లికార్జున స్వామి నీ దర్శించుకుని దర్శనం చేసుకున్నారు. శ్రీశైలంలో పూజల అనంతరం హెలికాప్టర్లో తిరిగి కర్నూలు ఏర్పాటుకు చేరుకున్నారు. మధ్యాహ్నం కర్నూల్ కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జిల్లా కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పటేల్, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, నంద్యాల ఎంపీ శబరి, తదితరులు స్వాగతం పలికారు.

## శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధానమంత్రి

శ్రీశైలం చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం దేవాలయం పక్కన నిర్మించిన శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని దర్శించారు. శివాజీ విగ్రహాన్ని దర్శించిన అనంతరం నిర్వాహకులు ప్రధానమంత్రికి మెమోటో అందజేశారు. శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జీవిత విశేషాలు చిత్రాలను గురించి నిర్వాహకులను ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని చాలా చక్కగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రధానమంత్రి అభినందించారు. శివాజీ గురించి చిత్రకారులు చెక్కిన శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. శివాజీ కేంద్రంలో ఉన్న దర్బార్ ధ్యాన మందిరాలలో పరిశీలించారు. శివాజీ మహారాజ్ విగ్రహాన్ని, వారి తల్లి విగ్రహాన్ని దర్శించి పూలమాలలు వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నిర్వాహకులు ఆలయ అధికారులు ప్రధా నీ వెంట ఉన్నారు



# మెడికల్ కాలేజీలను కాపాడుకోవడం అందరి బాధ్యత

### కోటి సంతకాల సేకరణ ప్రారంభం.. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 16 :**

రాష్ట్రంలోని 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవడం అందరి సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హితవు పలికారు. గురువారం పెద్దకడబూరు గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుమతి తెచ్చి ఏడు మెడికల్ కాలేజీలను ప్రారంభించారన్నారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని స్పష్టం చేశారు. పేదలకు వైద్య విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఇందులో భాగంగానే ఆదోనికి ప్రభుత్వ మెడికల్ కళాశాలను కేటాయించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై చంద్రబాబు విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి ముద్దుగా పీపీపీ పేరు పెట్టారన్నారు. పీపీపీ విధానం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యను, పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేయడానికి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీలపై పీపీపీ విధానం సరికాదని కూటమి నేతలకు తెలుసునని, అధినేత మాటకు కట్టుబడి కూటమి నేతలు గుడ్డిగా తల చూపుతున్నారని మండిపడ్డారు. ఆదోని సమీపంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల లేదని గుడ్డిగా మాట్లాడే టీడీపీ నాయకులు తేదీ, సమయం చెపితే వైసీపీ నేతృత్వంలో చూపిస్తామని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ విధానాన్ని నిరసిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకొనే యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని హితవు పలికారు.



పీపీపీ విధానాన్ని నిరసిస్తూ సంతకం చేసిన పత్రాన్ని వైసీపీ నేతలకు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**వైసీపీ హయాంలో అసెంబ్లీకి వెళ్లకుండా బాబు జీతం తీసుకోలేదా..**

వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీకి వెళ్లకుండా ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత సీఎం చంద్రబాబు జీతం తీసుకోలేదా అంటూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డిపై మండిపడ్డారు. ఏపీ చరిత్రలో ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా జీతం తీసుకోని ఒకే ఒక్కడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే జీతంపై మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా జీతం తీసుకొని నియోజకవర్గంలోని పేదలకు పంచుతున్నానని, రాజకీయాలకు అతీతంగా ఎవరైనా సాయమని తనను ఆశ్రయిస్తే తప్పకుండా తన జీతంలో నుంచి సహాయం చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే జీతం గురించి మాట్లాడడం సరికాదన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా వైసీపీ పోరాటం చేస్తే ఉనికి కోసమే ఉద్యమం చేస్తున్నారని ఆరోపణలు చేయడంపై మండిపడ్డారు. పెద్దకడబూరు మండలంలో నరవ రమాకాంతరెడ్డికి రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కొన్ని రోజులు తిక్కారెడ్డి, మరి కొన్ని రోజులు రాఘవేంద్ర రెడ్డితో వెళ్లడం నరవకే చెల్లిందన్నారు. టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి తండ్రికి కేడీసీసీ ఛైర్మన్ పదవి ఎమ్మెల్యే వల్లే వచ్చిందన్న విషయాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. కీ.శే. రామిరెడ్డి కేడీసీసీ ఛైర్మన్ అయినందుకే 2024లో రాఘవేంద్ర రెడ్డికి మంత్రాలయం ఎమ్మెల్యే సీటు వచ్చిందని తెలిపారు. 16 నెలలకే కూటమి ప్రభుత్వ పాలనలోని డొల్లతనాన్ని ప్రజలు గమనించారన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కోరారు. అనంతరం పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, జాలవాడి ఎంపీటీసీ వెంకటేష్, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జాము మూకయ్య, వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు గజేంద్ర రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘురామ్, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప, వైసీపీ వాలెంటీర్ విభాగం తాలూకా అధ్యక్షులు జాము వీరేష్, వైసీపీ వాణిజ్య విభాగం నాయకులు బ్రహ్మయ్య ఆచారి, మండల వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, నాయకులు హనుమాపురం పెద్దయ్య, హెచ్ మురవణి దేవదానం, పరమేష్, ప్రభాకర్, జాలవాడి ఆంజనేయులు, ఉసేని, చిన్నతుంబళం లింగన్న గౌడ్, చిన్న వీరేష్, బ్రహ్మయ్య, బోయ కడబూరి, పీకలబెట్ట మూకిరెడ్డి, బాపులదొడ్డి మహదేవ, నౌలేకల్ హనుమప్ప, హనుమంతు, మేకడోణ నాగేంద్ర, యోగేంద్ర, ముచ్చిగిరి సురేష్ గౌడ్, రాగిమాన్ దొడ్డి యంకప్ప స్వామి, రమేష్, గంగులపాడు రమేష్, దొడ్డిమేకల రామలింగ, చిన్నకడబూరు నాగరాజు, లక్ష్మన్న, మాధవరెడ్డి, కంబళదిన్నె నరసప్ప, ఈరన్న, అంజినయ్య, బారుసబ్బు అనిల్, మొట్రు దస్తగిరి, లోకయ్య, కుదే సుధాకర్, కొరవ సుందరం, శాంతిరాజు, రామాంజనేయులు, సుక్క కుమార్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



మాట్లాడుతున్న వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి సమావేశానికి హాజరైన వైసీపీ శ్రేణులు

# ప్రధానమంత్రి మోదీ పర్యటన దృశ్యమాలిక


















మాట్లాడుతున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి

# సర్పంచ్‌లకు రెండు రోజులు శిక్షణ తరగతులు

## యంపిడీవో జె. సుబ్బారెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 16:**
దువ్వూరు మండలంలోని గ్రామ సర్పంచులకు ఆదాయ వనరుల మీద నేడు రేపు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సభా భవనము నందు నేడు17వ తేదీ శుక్రవారం, రేపు18వతేది శనివారం రెండు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సొంత వనరుల ఆదాయము పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పకుండా హాజరు కావలసినదిగా ఆయన తెలిపారు. మండల సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సర్పంచులకు మరియు సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియపరచి శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరగుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు.


టిడిపిలో చేరిన వైసీపీ కార్యకర్తలు

# టిడిపిలో చేరిన వైసీపీ కార్యకర్తలు

**రామకుప్పం, అక్టోబర్ 16:**
మండలంలోని పంద్యాల మడుగు పంచాయతీ ఎస్ గొల్లపల్లి, కావలి మడుగు గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు, మహిళలు టిడిపి పార్టీలోకి చేరారు. గురువారం రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ వైసిపి కార్యకర్తలకు టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆకర్షితులై పార్టీలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, గజేంద్ర, పరుశురాం, సంపత్, ఉమేష్ ,ఆనంద్ కుమార్, రవికుమార్, రామ్మూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మినీ మార్కెట్ యార్డ్‌ను సందర్శిస్తున్న నేతలు

# రైతు మిత్ర సంఘాలతో ఆర్థిక అభివృద్ధి

**రామకుప్పం, అక్టోబర్ 16:**
రైతు కుటుంబాలు రైతు మిత్ర సంఘాలుగా ఏర్పాటుతో ఆర్థిక అభివృద్ధి చెందవచ్చుని ఏఎంసీ చైర్మన్ మునిరాజు పేర్కొన్నారు. గురువారం అధికార సిబ్బందితో మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలో రైతులను అన్ని విధాల అండగా ఉండి రైతుమిత్ర సంఘాలను ప్రోత్సహించింది అన్నారు. వైసిపి పాలనలో అవి నిర్వీరమై రైతులను ఇబ్బందులకు గురిచేసారన్నారు. అధికార సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులను సంఘాలుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి అన్నారు. అనంతరం మినీ మార్కెట్ యార్డ్ నేతలతో కలిసి సందర్శించారు. మార్కెట్ యార్డ్ లో కావలసిన వసతులపై చర్చించారు. ఆదర్శ మార్కెట్ యార్డ్ గా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునిస్వామి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి ,ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు రామ్మూర్తి, వెంకట్రామ గౌడు, నాగభూషణం, రఘు మనేంద్ర నాయక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జెట్ స్పీడ్‌తో అభివృద్ధి

## ఎమ్మెల్యే దగ్గుపాటి..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 16:**
డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు 2025


## విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా శక్తి పెంపు.. జన విజ్ఞాన వేదిక ప్రోత్సాహం..

**అట్లూరు, అక్టోబర్ 16:**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి 'చెకుముకి సైన్స్ సంబరాలు' రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్నాయి. ఈ కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనను పెంచడానికి, మేధోశక్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. ఈరోజు అట్లూరు మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరు హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీదేవి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని జె వి వి మండల కార్యదర్శి గౌరీ శంకర్ లు మాట్లాడుతూ,..... "జన విజ్ఞాన వేదిక నిర్వహించే ఈ చెకుముకి పరీక్షలు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో, మేధాశక్తిని పెంచడంలో అపారమైన ఉపయోగం కలిగిస్తాయి. అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలలో అందరూ తప్పకుండా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మండల స్థాయి (నవంబర్ 1), జిల్లా స్థాయి (నవంబర్ 23), రాష్ట్ర స్థాయి (డిసెంబర్ 12–14) పరీక్షలు ఈ క్రమంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పాల్గొని, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంచేందుకు అధ్యాపక బృందం చురుకుగా పనిచేయాలని సూచించారు.
జన విజ్ఞాన వేదిక 1988లో స్థాపించబడిన ప్రజా సైన్స్ ఉద్యమ సంస్థగా, విద్యార్థులకు శాస్త్రీయ పరిశోధనలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టి, పిల్లల భవిష్యత్తును ఆకారం ఇస్తోంది. ఈ చెకుముకి సంబరాలు ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించుకుని, ఉన్నత స్థాయిలకు ముందుకు సాగవచ్చని సంస్థ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధర్ ఐవారప్ప పాలకొండయ్య చంద్రకళ లక్ష్మీదేవి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు


'చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరిస్తున్న జన విజ్ఞాన వేదిక నాయకులు

# ఏఐతో భవిష్యత్తు నాయకునిగా లోకేష్

## డీసీసీబీ చైర్మన్ మంచూరు..



**బద్వేల్ అక్టోబర్ 16 :**
ప్రపంచస్థాయిలో విశాఖపట్నానికి ఉన్నతమైన గుర్తింపుని తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ జరిపిన కృషి భవిష్యత్తులో తిరుగులేని నాయకునిగా నారా లోకేష్ తొలి అడుగు వేశారని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరుసూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం చరవాణి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృత్రిమ మేదస్సు ఏఐ తీసుకురావడానికి నారా లోకేష్ చేసిన కృషిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం కర్నూల్ పర్యటనలో అభినందించారన్నారు. గూగుల్ ఏఐ విశాఖపట్నం కేంద్రంగా మంజూరు కావడం వలన విద్య ,వైద్య, వ్యవసాయ తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ జరిపిన కృషి కారణంగా 15 వేల మిలియన్ డాలర్లను ఖర్చుపెడుతూ విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ఏఐ ఏర్పాటు చేయడం ఆ ప్రాంత వాసుల అదృష్టమని ఆయన అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఏఐ వలన ప్రపంచ స్థాయిలోనే ఉత్తరాంధ్రకు గుర్తింపు కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మంచి ఎయిర్ పోర్ట్ షిప్పియార్డులు ఉన్న విశాఖపట్నంకు మంజూరు కావడంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి పనులను జరుపుకోగలమని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 16:**
గుత్తి, గుత్తి ఆర్ఎస్‌తో పాటు వివిధ గ్రామాల్లో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణా సంచారం పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చెక్కలచెరువు ప్రతాప్ కుట్టి పట్టణానికి చెందిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వర్ధిల్లాలి అంటే పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగానే గుత్తి పట్టణానికి చెందిన బోర్వెల్ నాగరాజు స్థానిక కొత్తూరులో గల అనాథ ఆశ్రమం నందు ఎమ్మెల్యే జయరామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగాగానే గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద తెలుగుదేశం పార్టీ ఐ టీడీపీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసే ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. వీరితోపాటు గుత్తి మండలంలోని బేతపల్లి వెంకన్న పల్లి ధర్మాపురం తొండపాడు బాచుపల్లి మాముదూరు అబ్బే దొడ్డి రజాపురం బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జయంతి వేడుకలను నిర్వహించారు.


ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు


ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

# దుకాణాలను తొలగించవద్దు

## ఎంపీని కలిసిన దుకాణ యజమానులు..

**గుత్తి, అక్టోబర్ 16:**
గుత్తి పట్టణంలోని గుంతకల్లు రోడ్లు గల దుకాణాలను తొలగించవద్దంటూ గురువారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా కృష్ణ ను స్థానిక దుకాణాల యజమానులు కోరారు. ఎంపీ అంబికా కృష్ణ కర్నూలు జిల్లా పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఉండగా సమాచారం అందుకున్న దుకాణాల యజమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ఆయన దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. తమ గత 50 సంవత్సరాలుగా రోడ్డు పక్కన చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నామని వారు హంపి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం రోడ్డు మరమ్మతు పనుల్లో భాగంగా గుంతకల్లు రోడ్డు లోని ఆర్ అండ్ బి బంగ్లాకు అనుకొని ఉన్న రోడ్డు పక్కన దుకాణాలను తొలగించి కొత్త దుకాణాలను ఏర్పాటు చేస్తామని ప్రచారం సాగుతుందన్నారు. ప్రభుత్వం గనక తమ దుకాణాలను తొలగించడం వల్ల తాము ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దుకాణాలను తొలగించకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు ఎంపీ అంబికా కృష్ణకు సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడతారని ఎంపీ అంబికా కృష్ణ వారి గ్రామర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు బైనాపురం శ్రీకాంత్ చౌదరి మాజీ ఎంపీపీ వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు


ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న స్థానిక దుకాణాల యజమానులు

# కనులపండువగా ఎత్తప్ప స్వామి ఉత్సవాలు

**రోళ్ల, అక్టోబర్ 16 :**
మండల పరిధిలోని గంతకల్లు గొల్లహట్టి, నసేపల్లి గొల్లహాట్టి, హులికుంట గొల్లహాట్టి, పిల్లిగుండ్లు గొల్లహట్టి, రత్నగిరి గొల్లహాట్టి, ఎం. రాయపురం గొల్లహాట్టి, తదితర గ్రామాల్లో గురువారం పాలుపొసే కార్యక్రమం ఘనంగా చేపట్టారు. జి జి హాట్టి గ్రామం లో వెలిసిన ఎత్తప్ప,చిత్ర లింగేశ్వర స్వామి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. యాదవుల ఆరాధ్య దైవమైన ఎత్తప్ప ఉత్సవాలను ప్రతి ఏటా ఆశ్వీయుజ మాసంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గొర్రెలు ఆవులు కళ్ల వద్దకు వెళ్లి స్వామివారి ప్రతిమను కళ్లంలో తయారు చేశారు. అనంతరం పాలతో ప్రతిమను అభిషేకించి మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో ఆలయం వద్దకు స్వామి ని తీసుకొచ్చారు. స్వామి వారికి వెండి బంగారు ఆభరణాలతో వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అర్ధరాత్రి ఉత్సవ విగ్రహాన్ని పూలతో ప్రత్యేకంగాలంకరించుకొని అర్చకులు దీపాన్ని చేతుల్లో పట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. యువకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు.
ఈ ఉత్సవాల్లో మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ,మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,యువ నాయకులు ఆనంద్ వెంకటేష్ హాజరైనారు. అదేవిధంగా జడ్పిటిసి అనంతరాజు మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


పాలుపొసే కార్యక్రమానికి తరలుతున్న గ్రామస్థులు

# పాలరులో నీటి ప్రవాహం

**రామకుప్పం, అక్టోబర్ 16:**
మండలంలోని కొల్లపల్లి వద్ద పాలరులో నీటి ప్రవాహం ఉదృతంగా ప్రవహిస్తుంది. గురువారం మండల సరిహద్దు అయిన కర్ణాటక బేతమంగళ చెరువు నిండి రామసాగరం వద్ద బుక్సంద్రం చెరువు మరవపోవడంతో మండలంలోకి నీరు ప్రవేశించింది. కొల్లుపల్లి, కొంగనపల్లి మీదుగా శాంతిపురం మండలానికి చేరుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అట్టడికి పోవడంతో ఈ నీరు ఎంతో దోహదపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నీరు నిల్వ లేకుండా ఆంధ్ర సరిహద్దులు దాటి తమిళనాడుకు చేరుతుంది. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకొని నీటి ప్రాజెక్టు నిర్మించాలని రైతుల కోరుతున్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల రైతులు జల హారతి ఇచ్చి విశేష పూజలు జంతు బలిదానం ఇచ్చారు.


కొల్లుపల్లి వద్ద నీరు ప్రవహిస్తున్న దృశ్యం

# యాడికి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

**యాడికి, అక్టోబర్ 16:**
యాడికి మండల కేంద్రంలోని ఎంపీటీవో సమావేశ భవనం నందు గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు గత మూడు నెలల నుండి జరిగిన అభివృద్ధి పనులు జరగబోయే పనులపై వివరించారు. ఈ సమావేశంలో తాగునీటి పరిశుద్ధం. పశువు పోషణ. వ్యవసాయం. గ్రామీణ ఉపాధి హామీ పథకం. స్త్రీ శిశు సంక్షేమ. వెలుగు. విద్యుత్. వైద్యం ఆరోగ్యం. డబ్ల్యూ ఎస్ పనులు . గృహ నిర్మాణం. హార్టికల్చర్. విద్య తదితర అధికారులు వివరించారు. అయితే ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే వారికి బిల్లులో రాకపోయినా పనులకు పోకుండా వారికి బిల్లులు పడుతున్నాయని ఆ బిల్లులో నాలుగు వాటాలు అందులో అధికారులకు ఒక భాగం. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒక భాగం కూలి పోకుండా వారికి ఒక భాగం అలా నాలుగు భాగాలు పంచుకుంటున్నారు వీటిపై చర్యలు ఎక్కడ అని ఎంపీటీవో వీర రాజుకు ఎంపీపీ బొంబాయి ఉమాదేవి తెలిపారు . అలాగే ఎంపీటీసీలకు. జడ్పిటిసికి దాదాపు రెండున్నర సంవత్సరం నుండి గౌరవ వేతనం కూడా ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు అధికారులకు తెలిపారు. కొందరు కూలి పని రాకుండా ఉన్నవారికి కూడా డబ్బులు వేస్తున్నారని అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు . వైస్ ఎంపీపీ చెన్నప్ప. ఏవో నాగేశ్వర్ రెడ్డి. ఆర్ ఐ కిష్టప్ప. హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్. ఎంఈఓ కాశప్ప. వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా. అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి. శంషాద్ బేగం. పశువైద్యాధికారి విజయలక్ష్మి. యాడికి పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీద్ర . ఆర్టికల్చర్ అధికారి ఉమాదేవి. విద్యుత్ శాఖ అధికారి. రాయలచెరువు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్. వెంకట రాజు పాటు ఆయా శాఖ అధికారు. సచివాలయ కార్యదర్శులు పంచాయితీ కార్యదర్శులు ఎంపీటీసీలు వెంకట నాయుడు. అవుకు నాగరాజు. రామ్మోహన్. నాగమణి. సర్పంచులు సంజీవ రాయుడు. పాల్గొన్నారు


సర్వ సభ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి.


సర్వ సభ్యసమావేశంలో పాల్గొన్న అధికారులు ప్రజాపతినిధులు

# సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు

## డిఎం అండ్ హెచ్ఓ ఫైరోజై బేగం

**తలుపుల, అక్టోబర్ 16:**
వ్యవహరిస్తూ సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎంహెచ్ ఓ ఫై రోజా బేగం హెచ్చరించారు. గురువారం ఆమె స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె హాస్పిటల్ లోని అన్ని రికార్డులను పరిశీలించారు. అలాగే ఓబుల్ రెడ్డి పల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్ హోమియోపతి వైద్యులు లక్ష్మీ నరసయ్య, సూపర్వైజర్లు పాల్గొన్నారు


రికార్డులను పరిశీలిస్తున్న ఫైరోజాబేగం

# టపాసుల విక్రయంలో జాగ్రత్తలు పాటించాలి

## నిబంధనలకు లోబడి టపాసులు విక్రయాలు జరపాలి.. తహసీల్దార్ సుబ్బారావు..



**అగళి, అక్టోబర్ 16:**
దీపావళి సందర్భంగా అగళి పట్టణంలో టపాసులు విక్రయదారులు తూచా తప్పకుండా ముందు జాగ్రత్తలు పాటించాల్సిందిగా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాపుకు పది అడుగుల మధ్య దూరం వ్యవధి ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రతి షాపు వద్ద నీటి నిల్వలతో ఉంచిన డ్రమ్ములను అందుబాటులో ఉంచాలన్నారు. అంతే కాకుండా ప్రతి షాపు వద్ద ఇసుకతో నింపిన బకెట్లను షాపు వద్ద ఉంచాలన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ఆక్సిజన్ డ్రమ్ములను అందుబాటులో తప్పనిసరిగా ఉంచాలన్నారు. ముఖ్యంగా టపాసులు యొక్క ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. కావున టపాసులు విక్రయించే షాపు యజమానులు ప్రభుత్వం యొక్క నిబంధనలకు లోబడి టపాసులను విక్రయించాలని అతిక్రమించి అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు

## జె.వి.వి చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలు ఆవిష్కరణ

**గూడూరు, అక్టోబర్ 16:**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్‌లో చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలను జె.వి.వి. ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జే.వి.వి. అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 35 సంవత్సరములుగా చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలలో మూఢనమ్మకాలు పోవాలంటే విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల అవగాహన కలగాలని జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ తద్వారా వారి వారి గ్రామాలలో ఈ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తారని చెప్పారు. చిత్తూరు జిల్లాలో సొంత బిడ్డలనే డంబెల్స్ తో కొట్టి చంపిన ప్రొఫెసర్లు ఈ మూఢనమ్మకాల కి పరాకాష్టాన్ని అని అలాంటి వాటి నుంచి బయట పడాలంటే సైన్స్ పట్ల అవగాహన అవసరమని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 18 వ తేదీన స్కూల్స్ స్థాయిలో నవంబర్ 1వ తేదీన మండల స్థాయిలో జరుగుతాయని అదే విధంగా మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయికి రాష్ట్రస్థాయికి అర్హత పొందుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, శ్రీనివాసాచారి, సురేష్, ఇబ్రహీం, రజనీకాంత్, పవన్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.


చెకుముకి సైన్స్ పరీక్ష గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు

## ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మికులకు చట్టాలు అమలు చేయాలి

**గూడూరు, అక్టోబర్ 16:**
రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు,చట్టాలు సరిగా అమలు చేయాలని, ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సి.ఐ.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తులసీరామ్ తెలియజేశారు. చట్టాలు అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోలలో పర్యటనలో భాగంగా గురువారం రోజు గూడూరు ఆర్టీసీ డిపోకి చేరుకోవడం జరిగింది. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను కలసి వారి పనివిధానం, మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసి ఎస్.డబ్ల్యూ.ఎఫ్ మరియు సి.ఐ.టి.యు పట్టణ నాయకులతో కలిసి గూడూరు డిపో మేనేజరు పి.సి.హెచ్.లక్ష్మి ని కలసి డిపోలో పనిచేస్తున్న స్వీపింగ్,వాషింగ్,వివిధ రకాల పనులు చేస్తున్న కార్మికులకు వేతనాలు కాంట్రాక్టర్ ద్వారా సరిగా అ%శీ%దే విధంగా చూడాలని ఔట్ సోర్సింగ్ కార్మికులకు హక్కులు, పనిగంటలు కార్మిక చట్టాలు, అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి. మల్లికార్జున,జిల్లా సహాయ కార్యదర్శి కె.ఎస్.వాసులు,గూడూరు డిపో అధ్యక్షులు రఘు రామయ్య,గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య కార్మికులు పాల్గొన్నారు.


డిపో మేనేజర్‌ను కలిసిన సిఐటియు ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య , కార్మికులు

## పారదర్శకంగా ఓటర్ల జాబితా నవీకరణ

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 16:**
ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులునూతన ఓటర్లకు అవగాహనకలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగావారి కుటుంబ సభ్యులనుప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలుబూత్ లెవల్ ఏజెంట్లనునియమించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, వై ఎస్ ఆర్ సి పి - వెంకట శేషయ్య, బీఎస్పీ - శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.


వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

## టపాసుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

### ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్ ..

**నెల్లూరు, అక్టోబర్ 16:**



విలేకరుల సమావేశంలో మాట్లాడిన పొదలకూరు ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్

ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు అక్రమంగా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై పేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని పొదలకూరు ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని బాణా సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచిన, తయారుచేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తహసీల్దారు, ఫైర్ ఆఫీసర్, పోలీసు వారు తో కూడిన మండల కమిటీ పరిశీలిస్తారన్నారు.ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగాఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పబోవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటుచేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.బాణసంచా విక్రయ లైసెన్స్ కలిగిన దుకాణదారులు మాత్రమే వాటిని అమ్మాలని, మిగిలినవారెవరైనా విక్రయించినా చట్ట వ్యతిరేకమన్నారు.బాణసంచా విక్రయ, తయారీ లైసెన్స్ కలిగిన దుకాణదారులు ప్రమాదాల నివారణ కోసం పాటించాల్సిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండాపాటించాలన్నారు.అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగాఉంచు కోవాలన్నారు. పట్టణం లోని హంస రెడ్డి కళ్యాణ మండపం లో తాత్కాలిక టపాసుల దుకాణాలు నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాణాసంచా అక్రమ నిల్వలు, విక్రయం లోనిబంధనలు పాటించకపోవడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగాఉంచుతామని తెలిపారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. .

**నెల్లూరు, అక్టోబర్ 16:**
గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ 11 కోట్ల 50 లక్షల రూపాయల టర్నోవర్ తో లాభాల బాటలో ఉందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెం గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ సొసైటీ ఎంపీఎఫ్‌సీ గొడౌన్‌కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాబార్డ్ నుంచి 40 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నిర్మాణం చేపట్టి సగంలో వదిలేసిన గుండాలమ్మ పాళెం సొసైటీ గొడౌన్ను కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక పూర్తి నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోనికి తెచ్చామన్నారు. ఏ పంటైనా కోతలయ్యాక మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉంటాయని గోదాములలో ధాన్యాన్ని నిల్వ చేయడం ద్వారా, రైతులు మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఎంపీఎఫ్‌సీ గోదాములో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులనే కాకుండా, ఎరువులు, విత్తనాలతో పాటు వ్యవసాయ పనిముట్లను కూడా నిల్వ చేసుకోవచ్చన్నారు. ఈ గోదాములు శాస్త్రీయ పద్ధతులలో నిర్మించడంతో నిల్వ చేసే వ్యవసాయ ఉత్పత్తులకు తేమ, పురుగులు,ఎలుకల నుండి పంటకు నష్టం జరగకుండా నివారించవచ్చన్నారు. రైతులు తమ పంటను గోదాములో నిల్వ చేయడం ద్వారాబ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చన్నారు.గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ పరిధిలో 1 వెయ్యి 32 మంది సభ్యులున్నారని గత ఆర్థిక సంవత్సరంలో 8 కోట్ల 95 లక్షల రూపాయలు స్వల్ప కాలిక, 22 లక్షల దీర్ఘ కాలిక రుణాలిచ్చి రైతులకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. రైతులకు 2 కోట్ల 50 లక్షల క్రాప్ లోన్స్ యిచ్చి 6 లక్షల ఆదాయంలో వున్న గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ భవిషత్తులో యింకా మెరుగైన పనితీరు కనబర్చి రైతులకు బాసటగా నిలవాలని కొత్తగా ఎన్నికైన సొసైటీ కార్యవర్గానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ బద్వేలు వినీల్ రెడ్డి, సొసైటీ కార్యవర్గ సభ్యులు పల్లంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, పంది శ్రీనివాసులు, ఎంపీటీసీ గరికపాటి రాజా, కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు అమరేంద్ర రెడ్డి,మందపాటి రమణారెడ్డి,కరకట్ట మల్లికార్జునలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు మరియు మండల టిడిపి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.



వ్యవసాయ సొసైటీ ఎంపిఎఫ్సి గోడౌను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి


జీఎస్టీ తగ్గింపు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

## రవాణా శాఖ ఆద్వర్యంలో జీఎస్టీ ఉత్సవ్

**నెల్లూరు, అక్టోబర్ 16:**
వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. వాహనాల ధరలపై జీఎస్టీ తగ్గింపు అవగాహన కల్పించే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూఒక్కో వాహనం ధరలో 10 వేలు నుంచి 1.20 లక్షల వరకు ధర తగ్గుతోందని, ప్రజలుఅవగాహనపెంచుకోవాలని పిలుపిచ్చిన సోమిరెడ్డి నిత్యావసర వస్తువుల ధరలు సైతం తగ్గాయని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులుజీఎస్టీ తగ్గింపు అమలు విషయంలో దుకాణాలు, వ్యాపార సంస్థలపై అధికారుల పర్యవేక్షణ పెట్టాలని చంద్రమోహన్ రెడ్డి అధికారులకు సూచించారు.

## 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 16 :**
జిఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తిచూపుతున్నా రన్నారు.ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు.వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ రామానాయుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనదారుడితో మాట్లాడించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి


సిడిపిఓ ఆధ్వర్యంలో జరిగిన 8వ రాష్ట్ర పోషణ మహా కార్యక్రమాల ముగింపు సమావేశం

## ముగిసిన రాష్ట్ర పోషణ మహా కార్యక్రమాలు

**నెల్లూరు, అక్టోబర్ 16:**
వెంకటాచలం సమగ్ర శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నందు 8వ రాష్ట్ర పోషణ మహా కార్యక్రమాలు గురువారం సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 224 అంగన్వాడీ కేంద్రాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలను ప్రతిరోజు వారి వారి పరిధిలోని గర్భవతులు, బాలింతలు ,0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషణ ఆహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రత మరియు బరువు ఎత్తులు సక్రమంగా, వయసు తగ్గట్టుగా ఉండేలాగా మరియు ప్రతి లబ్ధిదారులునికి పోషణ ఆహారం అందేలా చూసుకోవాలని తెలిపారు.అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం రీసర్ఛ్ అసోసియేటర్ సుజాత పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ విజయలక్ష్మి,సూపర్వైజర్లు: ఆదినారాయణమ్మ, జ్యోతిలక్ష్మి ,పద్మజ,సీతాలక్ష్మి, నాగలక్ష్మి, బి. పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## రాష్ట్రాభివృద్ధికి తోడ్పడని ప్రధాని పర్యటన

**అనంతపురం రూరల్, అక్టోబర్ 16 :**
ప్రధాని కర్నూలు పర్యటన వల్ల రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఏమైనా మేలు జరిగిందా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా మన రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి పూనుకోని ప్రధాని పర్యటనలేల అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మొండిగా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూటమి నేతలు కీర్తించడం వల్ల ప్రయోజనమేమిటి, రాష్ట్రాభివృద్ధికి ప్రధాని సహాయ చర్యలు ప్రకటించాలన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై బస్సు జాత

### ఏఐఎస్ఎఫ్ నాయకులు..

**నెల్లూరు, అక్టోబర్ 16:**
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని గురువారం రామకోటయ్య భవన్ నందు గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ విద్యారంగ సంస్థల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లోభాగంగాప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లోఉన్నఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు.. రాష్ట్రవ్యాప్తంగావిశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గం లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ విద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ 3వ తేదీన నెల్లూరు పట్టణంలోకి రావడం జరుగుతుంది. విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివం వర్మ, నాయకులు సోహిల్, అబ్దుల్ వికాస్తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్



పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

## సూపర్ జిఎస్టీ -సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

**నెల్లూరు, అక్టోబర్ 16 :**
సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన రవాణా రంగంలో కలిగే ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను, బ్యానర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్కరించారు.గురువారం తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన బైక్‌లు,కార్లు వివరాలను రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగాప్రచారంచేస్తున్నారు. సుమారు పదివేల నుంచి లక్ష రూపాయలకుపైగా ధరలు తగ్గినట్లురవాణా శాఖఅధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎస్టీ కమిషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, ఆర్టీవో ఎండి మథాని, ఎంవిఐ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

**నెల్లూరు, అక్టోబర్ 16 :**
మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యల పరిష్కరించాలని గురువారం ఎ పి మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.ఎంఈఓ దిలీప్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు మాట్లాడుతూ కార్మికులకు జులై, ఆగస్టు నెలలకు సంబంధించి వేతన బకాయిలు, బిల్లులు చెల్లించలేదన్నారు. భోజన నిర్వహాకుల ఖాతాలలో జమైనట్లు మెసేజ్లు పంపేరే కానీ వారి ఖాతాలకు డబ్బులు జమ కాలేదు. అప్పులు చేసి ప్రతినెల పిల్లలకు వండి పెడుతున్నామని తామిద్దరం పేదవారని వెంటనే తమ ఖాతాలకు వేతన బాకాయిలు చెల్లించాలన్నారు. సివిల్ సప్లై అధికారులు పిల్లలకు వండి పెట్టే బియ్యం నేరుగా పాఠశాలలకు పంపాలన్నారు. క్లస్టర్ తాము బియ్యం తెచ్చేందుకు రవాణా చార్జీలు 200 రూపాయలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయాలకు, భోజనం కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 26,000 ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు. ప్రతినెల 5వ తేదీ లోపల వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు.గ్యాస్ పిల్లలకు వంట వండి పెట్టేందుకు ప్రభుత్వం వారే సప్లై చేయాలి అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఎంఈఓ సమావేశాన్ని నిర్వహించాలని, క్రీడా ఉత్సవాలు, పేరెంట్స్ మీటింగ్‌కు తాము వండి పెట్టిన భోజనానికి బిల్లులు చెల్లించడం లేదని ఇవన్నీ చెల్లించాలి అన్నారు. ఈకార్యక్రమంలో అన్నపూర్ణమ్మ, గాయత్రి, సునీత,దిల్షాద్, సుజాత, విజయ ఆయాలు రమణమ్మ, పాల్గొన్నారు.


ఎంఈఓకి వినతి పత్రం అందజేస్తున్న మల్లికార్జునరావు, మహిళలు

# అనంత గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 16:** సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా 'రాయదుర్గం' లో ఈ తరగతులు ఈ నెల 17,18 తేదీల్లో చేపట్టేందుకు అన్ని యేర్పాట్లు పూర్తిచేశామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఓ. ఆనంద్ ఈ తరగతులను ప్రారంభిస్తారని, ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి రోజు ఉదయం ఆంధ్ర జ్యోతి అనంతపురం ఎడిషన్ ఇంచార్జి విజయభాస్కర్ గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకంటుంది అనే అంశాలపై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తరగతుల్లో హైదరాబాద్‌కు చెందిన ఇంగ్లీష్,విదేశీ భాషల యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. కె. రాజారాం "డెవలప్ మెంట్ జర్నలిజం" పై ప్రసంగిస్తారు. అనంతరం "కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) అంశం పై సీనియర్ జర్నలిస్ట్ విజయకుమార్ కుర్రా ప్రసంగిస్తారు. రెండవరోజు "క్రైమ్ రిపోర్టింగ్" పై ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ శ్రీశైలం రమేష్ ప్రసంగిస్తారు. అనంతరం సీనియర్ జర్నలిస ఏ. రాఘవ శర్మ "పత్రికా భాష" అంశం పై ప్రసంగిస్తారు. అనంతరం 99టి.వి. చీఫ్ ఎడిటర్ తోట భావన్నారాయణ "గ్రామీణ వార్తలు - ఎలెక్ట్రానిక్ మీడియా" అంశం పై ప్రసంగిస్తారు. పునశ్చరణ తరగతుల ముగింపు ఉత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

# ఆకాశమే హద్దుగ .. మధ్యతరగతి అమ్మాయి విజయగాథ

**పోలాకి అనూష విజయ ప్రస్థానం.**


పోలాకి అనూష

**పాతపట్నం. అక్టోబర్ 16:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలంలోని చిన్న గ్రామం భూరగాం. సాధారణ రైతు కుటుంబాలు, నిశ్శబ్దమైన జీవితం, కానీ పెద్ద కలలు కలిగిన యువతీ యువకులు. ఈ గ్రామం ఇప్పుడు గర్వపడే పేరు ఒకటి పోలాకి అనూష. ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన అనూష, తన కష్టపడి చదివే తత్వం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఇప్పుడు యునైటెడ్ కింగ్డమ్‌లోని చెస్టర్ యూనివర్సిటీలో హెల్త్ సర్వీస్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎస్సీ చదవడానికి స్కాలర్‌షిప్ పొందింది. కేవలం చదువే కాదు ఆమెకు ప్లేస్‌మెంట్ అవకాశమూ లభించింది. ఇది కేవలం ఆమెకే కాదు, మొత్తం గ్రామానికి గర్వకారణం. చదువే మార్గం, పట్టుదలే బలం: పాతపట్నం గ్రామంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఆమె విద్యా ప్రయాణం ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచే ఆమెకు చదువుపై మక్కువ. పరీక్షల్లో ఎల్లప్పుడూ అగ్రస్థానంలో నిలిచిన అనూష, ప్రతిసారీ కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించడం తన అలవాటుగా మార్చుకుంది. "నా గ్రామం చిన్నదైనా, నా కలలు పెద్దవి. చదువు ఉంటే ప్రపంచం ఎక్కడికైనా తీసుకుపోతుంది" అని ఆమె నమ్మకం.రాత్రుళ్లు లండన్ యూనివర్సిటీల గురించి పరిశోధిస్తూ, అప్లికేషన్లు తయారు చేస్తూ గడిపిన రోజులు ఆమె కృషికి నిదర్శనం. ఐఈఎల్టీఎస్ పరీక్షలో అద్భుతమైన స్కోర్ సాధించి తనకు అవకాశాల ద్వారాలు తెరిచుకుంది. కుటుంబం ం బలమైన వెన్నుదన్ను: అనూష తండ్రి పోలాకి గణపతిరావు రైతు. తల్లి పోలాకి వరలక్ష్మీ గృహిణి. మధ్యతరగతి కుటుంబం అయినప్పటికీ, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ఆమె చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. "నా కూతురు చదువుతో మా పేరు ప్రఖ్యాతులు తేవాలి" అన్న తండ్రి మాటలు ఆమెకు జీవిత మంత్రంలా మారాయి. ఆ తల్లిదండ్రుల త్యాగమే ఆమెకు ఆధారం. "అమ్మా నాన్నా నమ్మకం లేకపోతే నేను ఇంత దూరం రాలేనని" అనూష చెబుతుంది.?? ప్రపంచానికి స్ఫూర్తి: చెస్టర్ యూనివర్సిటీ లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో స్కాలర్‌షిప్‌తో చేరడం అనూష జీవితంలో ఒక మైలురాయి. ఆమె కల ం భారతదేశంలో ఆరోగ్య సేవల నాణ్యతా నిర్వహణను మెరుగుపరచడం, ఆధునిక హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విధానాలను ప్రవేశపెట్టడం. "భారతదేశంలో ప్రతి రోగి మంచి సేవలు పొందాలంటే, ప్రపంచ ప్రమాణాల మేనేజ్‌మెంట్ పద్ధతులు తీసుకురావాలి" అని ఆమె అభిప్రాయం. ఒక స్ఫూర్తిదాయక సందేశం: పోలాకి అనూష కథ, పాతపట్నం యువతకు మాత్రమే కాదు గ్రామీణ భారత యువతకు ఒక ప్రేరణాత్మక ఉదాహరణ. పరిస్థితులు ఎన్ని కఠినమైనా, మనసులో లక్ష్యం, నిబద్ధత, కృషి ఉంటే ప్రపంచంలో ఏ అడ్డంకీ ఆపలేదని ఆమె చూపించింది. భూరగాం గ్రామం నుంచి బ్రిటన్ వరకు సాగిన అనూష ప్రయాణం ంకష్టానికి, తల్లిదండ్రుల త్యాగానికి, విద్యకు విలువ ఇచ్చిన ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఒక స్ఫూర్తి కథ. "ఆకాశమే హద్దుగా" అని మనసారా నమ్మిన వాళ్లు, నిజంగానే ఆకాశాన్ని తాకగలరని ఆమె నిరూపించింది.


పోలాకి గణపతిరావు, పోలాకి వరలక్ష్మీ దంపతులు


జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి

# జీఎస్టీ అవగాహన కార్యక్రమం

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి..

**పాతపట్నం, అక్టోబర్ 16:** వాహనాల కొనుగోలు, విడిభాగాల కొనుగోలులో సవరించిన జీఎస్టి రేట్లు తెలుసుకొని కొనుగోలు చేయాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి సూచించారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు ,కార్లు, ట్రాక్టర్లు మరియు వాటి విడిభాగాలు కొనుగోలు చేసేటప్పుడు సవరించిన జీఎస్టీ రేట్లు తో వ్యాపారి ఇస్తున్నాడా లేదా అనేది కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ అవగాహన కార్యక్రమాలు ప్రజలందరకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మరియు క్యాబ్ డ్రైవర్లు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు సవరించిన రేట్లు కచ్చితంగా చూసుకోవాలన్నారు. వ్యాపారస్తుడు సవరించిన రేట్లు ప్రకారం ఇవ్వకపోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లు కచ్చితంగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని కోరారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సైలాడ సతీష్ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ జీఎస్టీ తగ్గుదల రేట్లు, ప్రజలందరికీ తెలిసేలా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు, ఎంపీడీవో రమణమూర్తి, సర్పంచి ప్రతినిధి జోగారావు, శ్రీ నీలమణి దుర్గ ఆలయ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు,కూటమి నాయకులు దుర్గాప్రసాద్, వెంకట్రావు, చిన్నయ్య, ఆనంద్ రాజారావు, ప్రభాకర్ ఇతర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రాయదుర్గం ప్రభుత్వ బీసీ కాలేజ్ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

**రాయదుర్గం, అక్టోబర్ 16:** రాయదుర్గం ప్రభుత్వ బీసీ కాలేజ్ హాస్టల్‌లో పలు సమస్యలు నెలకొన్నాయని, ఇందుకు బాధ్యులైన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అంజనేయులు, ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా ఉపా అధ్యక్షులు బంగి శివ కోరారు. వార్డెన్‌ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థులతో కలిసి బీసీ హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ దసరా సెలవులు అనంతరం 5 తేదీన హాస్టల్స్ తెరుచుకుంటే వారికి టిఫిన్ భోజనాలు పెట్టడం లేదన్నారు. గత మూడు రోజుల నుంచి మొదటి సంవత్సరం డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు వార్డెన్ కోరిన పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమస్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తక్షణమే వార్డెన్ సస్పెండ్ చేయాలని కోరారు. ఒక్కోరోజు మూడు గంటలైనా విద్యార్థులకు భోజనం పెట్టడం లేదన్నారు. టిఫిన్, భోజనం. పెట్టాలని విద్యార్థులు కోరగా బయటకు వెళ్లి తినాలని అంటున్నారన్నారు. వంటమనిషి తోపాటు ఇంకొకరు ఉన్నా విద్యార్థులతో వంటపనులు, కూరగాయలు తరగిస్తున్నారని ఆరోపించారు. సన్న బియ్యంలో పురుగులు. వస్తున్నాయన్నారు. ఇలా సమస్యలు ఉన్నాయని ఎవరికి చెప్పకూడదని విద్యార్థులను వార్డెన్ బెదిరిస్తున్నారన్నారు. తాగునీరు కూడా విద్యార్థుల తోనే తెప్పిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాజు. మున్న. రాందాస్ బాలు. హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు ఏఐఎస్ఎఫ్ బస్సు జాత

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి .. రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్..**

**ఒంగోలు, అక్టోబర్ 16:** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని ఒంగోలు పట్టణంలో సిపిఐ కార్యాలయం లింగయ్య భవన్‌లో గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ విద్యారంగ సంస్థల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థిల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లో భాగంగా ప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే నిర్మించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గం లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ రెండవ తేదీన ఒంగోలు పట్టణంలోకి రావడం జరుగుతుంది విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కల్యాణ్ నాయకులు తాహిద్ ఇఫ్రాజ్ లోకేష్ స్టాలిన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నియంత పాలన

**వేధింపులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**




**పాతపట్నం, అక్టోబర్ 16:** రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరిగాయని అన్నారు. కూటమి నాయకులు చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎటు పోతున్నాయో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు. మంత్రి లోకేష్ రూపొందించిన రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, సామాన్యులకు సైతం భద్రత లేదన్నారు. దాడులు, హత్యలు, ఆరాచకాలు రాష్ట్రంలో నిత్యకృత్యం అయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల కల్తీ మద్యంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలకు పెద్ద ఎత్తున నాయకులు, మహిళలు హాజరుకావడంతో అధికార పార్టీ నాయకుల గుండెల్లో బయం ఏర్పడిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో, పలాస నియోజకవర్గానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి అనే వైఎస్సార్సీపీ కార్యకర్తపై మహిళా పోలీసును తోసేశారంటూ ఒక పస లేని ఆరోపణను తెరపైకి తెచ్చి వేధించాలని చూస్తున్నారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయాలని, ఏదో ఒక రకంగా వేధింపులే లక్ష్యంగా ఈ టీడీపీ కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు.

# కర్నూలు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**పాతపట్నం, అక్టోబర్ 16:** దేశవ్యాప్తంగా పన్ను సంస్కరణలు, అభివృద్ధి ప్రగతిని ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గం నన్నూరి టోల్ ప్లాజా సమీపంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పేరిట భారీ బహిరంగ సభఘనంగా జరిగింది.ఈ సభలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన పారదర్శకత, వ్యాపార సౌలభ్యం, ప్రజలకు లభిస్తున్న లబ్ధి అంశాలను మోదీ గారు వివరించారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు సహచర ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. సూపర్ జీఎస్టీ వంటి సంస్కరణలు వ్యాపార రంగానికి ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయి" అని అన్నారు. అలాగే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం లబ్ధి పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సభ ప్రాంగణంలో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణం నినాదాలతో మార్మోగింది. ప్రధాని మోదీ చేత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ జీఎస్టీ ద్వారా వ్యాపార సౌలభ్యం పట్ల చర్చసభలో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.


కర్నూలులో జరిగిన ప్రధాని మోదీ సభలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**104 డివిజనల్ అధికారి దినేష్ కుమార్ ..**

**హిరమండలం, అక్టోబర్ 16:** హిరమండలం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెందిన 104 సంచార వైద్య వాహనాన్ని నిర్వహణ పై భవ్య యాజమాన్యం డివిజనల్ అధికారి కె దినేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో లో వాహనం మెయింటెనెన్స్, మందులు, వైద్య పరికరాలను ఆయన పరిశీలించారు. అనంతరం అంబావిల్లి గ్రామంలో 104 వైద్య శిబిరం ను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 104 సంచార వాహన పైలెట్ అప్పారావు డిఇఓ సీతారామరాజు ఎం ఎల్ హెచ్ పి స్వర్ణకుమారి, ఎఎన్ఎం జ్యోతి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


104 వాహనాన్ని తనిఖీ చేస్తున్న 104 డివిజనల్ అధికారి దినేష్ కుమార్


వైద సేవలపై ఆరా తీస్తున్న 104 డివిజనల్ అధికారి దినేష్ కుమార్

# శ్రీ కొల్లపురమ్మ జాతర మహోత్సవం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి..**

**మడకశిర, అక్టోబర్ 16 :** గుడిబండ మండలం కెఎన్ పల్లి గ్రామంలో జరిగిన శ్రీ కొల్లపురమ్మదేవి పెద్ద జాతర మహోత్సవం సందర్భంగా కెఎన్ పల్లి సర్పంచ్ శ్రీమతి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు వడ్డెగెరప్ప కుమారుడు నాగభూషణ వారి ఆహ్వానం మేరకు మడకశిర మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్సీపీ సిఇసి సభ్యులు డాక్టర్ ఎం.తిప్పేస్వామి హాజరయ్యారు.వారి స్వగృహంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జాతర మహోత్సవం విందు బోజనంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సర్పంచు శ్రీమతి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.శాలువా కప్పి,పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొంకల్లు వాల్మీకి శివకుమార్,సింగల్పిండో మాజీ అధ్యక్షులు మోపురుగుండు చంద్రశేఖర్,జడ్పీటీసీ భూతరాజు,సర్పంచులు తాళికెర రంగస్వామి, చిగతుర్పి హనుమంతరాయప్ప,రాళపల్లి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకల్లు రమేష్,రఘు, నయాజ్,హరీష్,తదితరులు, ముఖ్య నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.


విందు భోజనంలో పాల్గొన్న డాక్టర్ తిప్పే స్వామి


వైకాపా నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ తిప్పేస్వామి

# కొల్లూరి కవి మృతి

**అమరావతి, అక్టోబర్ 16 :** ప్రముఖ కవి, ఎక్స్ రే సాహిత్యసేవా సంస్థ వ్యవస్థాపకులు, మినీ కవితా సారధి కొల్లూరి(72) గురువారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రిలో కాలికి చికిత్స నిమిత్తం 15 రోజుల క్రితం చేరిన కిడ్నీ సమస్యలతో డయాలసిస్ తీసుకుంటూ గురువారం రాత్రి గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆంధ్రా బ్యాంకు అధికారిగా జీవితం ఆరంభించిన కొల్లూరి అమలాపురంలో వంశపారంపర్య కొల్లూరి సత్రం నిర్వహించేవారు. ప్రముఖ సినీ దర్శక, రచయిత విజయబాపినీడు తెచ్చిన చిరంజీవి పత్రికకు సంపాదక సారథ్యం వహించారు.

# ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేపట్టాలి

**టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి రమణ..**

**హిరమండలం, అక్టోబర్ 16:** హిరమండలం గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారు కేంద్రము ను గురువారం టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటి నుండి శత శాతం చెత్త సేకరణ చేపట్టాలని ఆయన తెలిపారు.తడి, పొడి చెత్త కేంద్రానికి తరలించాలని తెలిపారు.ఐవిఆర్ కాల్స్ పై అవగాహన కల్పించుటకు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ.వో ఎం భాస్కరరావు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెత్త కేంద్రంను పరిశీలిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ



# ప్రధానమంత్రి మోదీ శ్రీశైలం పర్యటన దృశ్యమాలిక






























# వరుస సినిమాలతో అనుపమ దూకుడు

మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్' మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శుభం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాడ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం 'బైసన్' విడుదల కాబోతోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. 'బైసన్' తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏదైనా ఆమెకు మెమొరబుల్ హిట్ ను అందిస్తుందేమో చూడాలి.



# పెద్దినుంచి త్వరలో లవ్‌సాంగ్



రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# సక్సెస్‌కై రవితేజ ఎదురు చూపు

మాస్ మహరాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. 'నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్' వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో 'అనార్కలి' అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. 'నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ' సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థ్రిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు. ఇక రవితేజ చేయబోతున్న 78వ సినిమాను కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేస్తాడని సమాచారం. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాలను డైరెక్ట్ చేసిన కళ్యాణ్ శంకర్ నిజానికి 'టిల్లూ క్యూబ్' కు డైరెక్ట్ చేయాల్సి ఉంది. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తానని చెప్పారు. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్... ఆ సినిమాను పక్కన పెట్టి రవితేజతో ఓ సూపర్ హీరో మూవీ చేస్తాడని సమాచారం. సో... 'మాస్ జాతర' తర్వాత నాగవంశీ... రవితేజతో తీయబోయే సినిమా ఇది. ఇలా... వరుసగా నాలుగు డిఫరెంట్ జానర్స్ తో రవితేజ సినిమాలు చేస్తున్నాడు. మరి ఈ చిత్రాలలో ఏవేవి రవితేజను తిరిగి సక్సెస్ ట్రాక్ లోకి తీసుకొస్తాయో చూడాలి.




# ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో



తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూత నివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

# రష్మిక మైసాకు జేక్స్ బిజోయ్ సంగీతం



నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.